దిగుబడిరాక మిర్చి ధరలేక పత్తి

ప్రకాశం రైతు కుదేలు



నాగులుప్పలపాడు మండలం చదలవాడలో బొబ్బర తెగులు సోకి, నీరు లేక బెట్టకొచ్చిన మిరప తోట

ప్రకాశం జిల్లాలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. వర్షాభావం రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తే.. తెగుళ్లు పంటల దిగుబడిని దెబ్బతీశాయి. నీరులేక ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు అదనపు పెట్టుబడులు పెట్టిన రైతులు.. పంటలకు ధర లేక దిగులు చెందుతున్నారు. ఇప్పటికే పత్తి సాగు చేసిన ఇద్దరు కౌలు రైతులు అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నారు. మిర్చి ధర బాగున్నా దిగుబడి మాత్రం పాతాళంలో ఉంది. 50 శాతం పంట దెబ్బతిన్నది. పంట చేలో ఉన్నంతకాలం ఆశాజనకంగా ఉన్న మినుము, కంది ధర ఇప్పుడు సగానికి పడిపోయింది. ఎస్ఎస్‌పి, కొమ్మమూరు కాలువ పరిధిలో ఏటా మూడు లక్షలకుపైగా సాగయ్యే మాగాణి, నీరు లేక ఈ ఏడాది పడావుగా పడి ఉంది. రాళ్లపాడు ప్రాజెక్టు కింద సాగైన అరకొర పంట కూడా నీరులేక ఎండిపోవడంతో ఈ యేడు తిండిగింజలకూ కరువొచ్చింది. ఇంతదారుణమైన పరిస్థితుల్లో రైతులుంటే.. ఉపన్యాసాలతో ఊరగొట్టే బాబు సర్కారు కించిత్ కూడా చలించకపోవడం దారుణం.

పంగులూరు మండలం చందలూరులో పాల ట్యాంకర్‌తో మిరప తోటలకు నీటిని తోలుతున్న దృశ్యం

- ట్యాంకర్ల లెక్కన నీటి కొనుగోలు
- 10 సెంట్లు తడపడానికి 20 రోజులు
- బొబ్బర దెబ్బతో మిర్చి దిగుబడి పతనం
- ధర పెరిగినా రైతుకురాని లాభం
- భారీగా పడిపోయిన పత్తి, మినుము, కంది ధర
- కోటీ 50 లక్షల పనిదినాలు మటాష్

ప్రజాశక్తి - ప్రజాశక్తి యంత్రాంగం:

మిర్చి ధర సెన్సెక్స్‌లా రోజురోజుకూ పెరుగుతోంది. ఆనందంతో గంతేయాల్సిన రైతులు మాత్రం దిగాలుగా దిగుబడి వైపు చూస్తున్నారు. పంట సాగైన కొద్ది రోజుల నుంచే వర్షాభావం వెంటాడింది. దానికి బొబ్బర (జెమిని) తెగులు తోడైంది. బోనస్‌గా బోర్లలోనూ చుక్కనీరు లేక పొలాలు ఎండుతున్నాయి. కొందరు ట్యాంకర్ల తోనూ, మరి కొందరు ఊట బావులు ద్వారా నీటిని తోడుకుంటూ ఆ పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. మిర్చిని కాపాడుకునేం దుకు ఇంకొల్లు మండలంలోని ఇంకొల్లు, పోతిన వారిపాలెం, దగ్గుబాడు, పావులూరు, మెట్లపాలెం, నాగండ్ల గ్రామాలతోపాటు మార్టూరు మండలంలోని ద్రోణాదుల, బొబ్బేపల్లి గ్రామాల్లో బావుల్లో నీరు కొనుగోలు చేసి పంటను తడుపుకుంటున్నారు. సూదివారిపాలెం, ఇంకొల్లులోని చెరువుల్లో సాగర్ కాలువ అంచుల్లో కొద్దిపాటి నీటి ఊట వచ్చినా వేలకు వేలు ఖర్చు చేసి కొత్తగా బావులు తవ్వి పంటలను తడుపుకుంటున్నారు. బావుల్లేని రైతులు వాటిల్లోని నీటిని కొనుగోలు చేస్తున్నారు. రోజుకు గంట చొప్పున ఎకరం తడవడానికి 20 రోజులు పడుతోంది. కొందరు రైతులు గంటకు వెయ్యి రూపాయలు తీసుకుని నీటిని అమ్ముకుంటున్నారు. ట్రాక్టర్ ట్యాంకర యితే రూ.500, పాల ట్యాంకరయితే రూ. వెయ్యికి విక్రయిస్తున్నారు. బాడుగ అదనపు ఖర్చు. ద్రోణాదుల, బొబ్బేపల్లి నుంచి ఇంకొల్లు, పోతిన వారిపాలెం, దగ్గుబాడులకు ట్రిప్పుకు రూ.1800 బాడుగ వసూలు చేస్తున్నారు. ఈ లెక్కన ఎకరాకు 15 నుంచి 20 ట్యాంకర్లు అవసరం. పంగులూరు, కారంచేడు మండలాల్లోనూ ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేసి మిర్చిని కాపాడుకుంటున్నారు. కారంచేడు రొంపేరు వాగు, దొంగ తూముల దగ్గర నుంచి నాగన్న సప్తా వరకూ నీరు ఏ ప్రాంతంలో అధికంగా ఉంటే అక్కడే ఇంజన్లు ఏర్పాటు చేసి ట్యాంకర్లను నింపుకుంటున్నారు. ఒకేసారి అధికంగా ఇంజన్లు ఉపయోగించడంతో వాగులో ఉన్న మురుగునీరు కూడా అయిపోతోంది.

మిర్చి దిగుబడి పది శాతమే..

జిల్లాలో లక్షా 20 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. 60 శాతం పంట 2 నుంచి 6 క్వింటాళ్లలోపు దిగుబడే వస్తోంది. 30 శాతం పంట 6-10 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. గరిష్టంగా 12 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. గతేడాది 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. దానితో పోల్చితే ఇప్పు డొస్తున్న దిగుబడి పది శాతమే. నాగులుప్పపాడు మండలంలో కళ్లగుంట నుంచి రాచపూడి, కొనికి, ఇంకొల్లు, దగ్గుబాడు, అడ్డరోడ్డు, ఇడుపులపాడు అడ్డరోడ్డు వరకూ అన్ని గ్రామాల్లోనూ మిర్చి రైతులు బాగా దెబ్బతిన్నారు.

పత్తి ధర సగానికి పతనం

జిల్లాలో లక్షా 30 వేల ఎకరాల్లో పత్తిసాగు చేశారు. వీరిలో ఎక్కువ మంది కౌలు రైతులే. ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకూ కౌలు ఉంది. ఎకరాకు రూ.40 వేల పెట్టుబడి అయింది. వర్షాభావం, తెగుళ్ల పంటపై తీవ్ర ప్రభావం చూపడంతో ఎకరాకు సగటున ఐదు క్వింటాళ్ల దిగుబడే వచ్చింది. పది శాతం పంటలోనే ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలు రూ.2,800 నుంచి రూ.3,500కే కొన్నారు. దీని వల్ల 70 శాతం మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. పది శాతం మంది రైతులు బొటాబొటిన గట్టెక్కారు. పదేళ్ల క్రితం క్వింటాలు పత్తి రూ.ఐదు వేలుంది. అప్పుడు పెట్టుబడి ఎకరాకు రూ.20 వేలు. ఇప్పుడు పెట్టుబడి రెట్టింపయింది. ధర దాదాపు సగానికి పడిపోయింది. ఫలితంగా పత్తి రైతులు అప్పులపాలై ఇటీవల ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. మోన్‌శాంటో విత్తనాలు ఫెయిల్ కావడం వల్లే నష్టాలొచ్చాయని వ్యవసాయ శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఇటీవల ప్రకటించడం గమనార్హం.

కన్నీరు పెట్టిస్తున్న కంది ధర

కంది రైతులకూ నిరాశే. నెల క్రితం క్వింటాలు రూ.14 వేలు ంది. ఇప్పుడు పంట నూర్పిళ్లు జరుగుతున్నాయి. వ్యాపారులు ధర సగానికి దిగ్గోశారు. ప్రస్తుతం క్వింటాలు రూ.7వేల నుంచి రూ.7500 వరకూ ఉంది. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా దర్శిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా ఇప్పటికి ఒక్క క్వింటాలు కూడా కొనలేదు. మినుము కూడా క్వింటాల్ రూ.80 వేలకు పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

సాగులేక రూ.225 కోట్ల నష్టం

ఎన్ఎస్‌పి ద్వారా, కొమ్మమూరు కాలువ ద్వారా ఈ ఏడాది చుక్క నీరు రాలేదు. ఫలితంగా వీటి ఆయకట్టులోని మూడు లక్షల ఎకరాల పడావుగా పడి ఉంది. దీన్ని సాగు చేసే వేలాది మంది రైతులు ఉపాధి కోల్పోయారు. కోటీ 50 లక్షల పనిదినాలు కోల్పోయారు. సగటున రోజుకు రూ.150 చొప్పున రూ.225 కోట్లు వ్యవసాయ కూలీలు నష్టపోయారు. రాళ్లపాడు ప్రాజెక్టు కింద కొద్దీగొప్పా సాగైనా అదీ నీరు లేక ఎండిపోతోంది. ఫలితంగా జిల్లాకు తిండి గింజలు కూడా దొరకని పరిస్థితేర్పడింది. కొద్ది రోజులుపోతే బహిరంగ మార్కెట్లో బియ్యం ధర భారీగా పెరిగే అవకాశముంది.

మహిళారైతునూ, కౌలు రైతునూ బలి తీసుకున్న అప్పులు

పర్చూరు మండలం, నూతలపాడు పంచాయతీ, కుర్రప్పాలెంలో జడా కోటేశ్వరరావు(45) కౌలు రైతు. ఎకరాకు రూ.20 వేల చొప్పున మూడెక రాలు కౌలుకు పత్తి, ఎకరాన్నర మిర్చి వేశారు. పత్తి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. క్వింటాలు రూ.3,200కే అమ్మారు. ఎకరన్నర మిర్చిలో నాలుగు క్వింటాళ్లు దాకా వచ్చింది. అది కల్లంలో ఉంది. వీటి పెట్టుబడికి రూ.ఐదు లక్షలు అప్పు చేశారు. వీటిని తీర్చాలని వడ్డీ వ్యాపారులు ఒత్తిడి చేస్తున్నారు. మిర్చి కల్లం జరుగుతుండగానే ఒక వడ్డీ వ్యాపారి అక్కడికొచ్చారు. తన అప్పు ఇవ్వాలని పరుషంగా అడిగారు. అసభ్య పదజాలంతో దుర్భాషలాడారు. మనస్థాపం చెందిన కోటేశ్వరరావు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. అలాగే.. భర్త గ్రానైట్ కంపెనీలో కార్మికుడుగా పనిచేస్తుండగా పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తూ ముగ్గురు పిల్లలను చదివించుకుంటున్న విజయకుమారిని పంట నష్టాలు, అప్పులు బలి తీసుకున్నాయి. ఈమెది పర్చూరు మండలం కొల్లావారిపాలేం. ఈమె 16 ఎకరాల్లో పత్తి సాగు చేశారు.రూ.9 లక్షలు అప్పు చేసి సాగు చేశారు. బెట్ట, తెల్లదోమ వల్ల పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. వచ్చిన పత్తిని పూర్తిగా అమ్మినా అప్పులు తీరలేదు. అప్పు ఎలా తీర్చాలో అర్థంకాక, పిల్లల చదువులు ఏం చేయాలో దిక్కుతో చక మనస్థాపంతో నువకాన్ పురుగుల మందులో చక్కెర కలిపి తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

అన్ని రకాలుగా తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి. విత్తనాల దశ నుంచి పెట్టుబడులు, సాగు నీరు, దిగుబడులు, మార్కెట్ వంటి అన్ని సందర్భాల్లోనూ రైతులు ఏదో విధమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. నష్టాల పాలయ్యే కౌలు రైతులకు భరోసా కల్పించాలి.

- పెంట్యాల హనుమంతరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

మూడెకరాలకు రూ.1.70 లక్షలు నష్టపోయా

మూడెకరాలకు రూ.50 వేలు ముందస్తుగా కౌలు చెల్లించి మిర్చి సాగు చేశా. ఎకరన్నర నెంబరు-5, ఎకరాన్నర నాటురకం. నారు, నాట్లు, దున్నకం, ఎరువులు, తెగుళ్ల, పురుగు మందుల నివారణకు, నీటి తడి తదితర ఖర్చులకు మొత్తం ఎకరాకు రూ.97 వేలు అయ్యాయి. నెంబరు-5 రకానికి బొబ్బర తెగులు ఎక్కువ కావడంతో దున్నేసి శనగ ఎద పెట్టాం. నాటు రకం మిర్చి ఎకరాకు ఐదు క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చే అవకాశం లేదు. ప్రస్తుతం పెరిగిన రేటు ప్రకారం చూసుకున్నా రెండు ఎకరాలకు 8 క్వింటాళ్లు అయితే గగనం. క్వింటాలు రూ.13 వేలు చొప్పున రూ.లక్షా నాలుగు వేలే వచ్చేది. మూడెకరాలకు అయిన పెట్టుబడి 2.80 లక్షలు. ఈ లెక్కన నష్టం రూ.లక్ష 70 ఆరువేలు.

- కామేపల్లి వేంకటేశ్వర్లు, కౌలు రైతు, ఇంకొల్లు

ధర రెట్టింపయినా మిగిలేది లేదు

గతేడాది రెండెకరాలు మిరప వేస్తే 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. రూ.రెండు లక్షల ఇరవై వేలు ఖర్చయింది. అప్పటి ధర ప్రకారం క్వింటా రూ.8 వేలు చొప్పున అమ్మితే రూ. 3.20 లక్షలొచ్చాయి. ఖర్చులు పోగా రూ.లక్ష వరకూ మిగిలింది. ఈ ఏడాది అధిక కౌలు చెల్లించి నాలుగెకరాలు సాగు చేస్తే మూడున్నర లక్షలు ఖర్చయింది.

ఘంట మంజు, కౌలు రైతు, ఇంకొల్లు

వైద్యవిద్యలో సమూల మార్పులు

- విద్యార్థులకు త్వరలో ట్యాబ్‌లు
- మంత్రి కామినేని శ్రీనివాస్

వసతి గృహాన్ని ప్రారంభిస్తున్నమంత్రి కామినేని

ప్రజాశక్తి-గుంటూరు

వైద్య విద్యలో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. రూ.7 కోట్లతో నిర్మించిన గుంటూరు మెడికల్ కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని ఆదివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల విద్యార్థులకు త్వరలో 8వేల ట్యాబ్‌లు ఇస్తున్నామని, 500 పుస్తకాలతో డిజిటల్ లైబ్రరీ, వీడియో తరగతి గదులు, నైపుణ్య శిక్షణకు ల్యాబ్‌లు తదితర అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. వైద్య ఆసుపత్రుల్లో రూ.500 కోట్ల విలువగల 56వేల పరికరాలు ఉండగా వాటిలో 7వేల పరికరాలు పనికిరానివిగా గుర్తించామని, వాటి స్థానంలో కొత్తపరికరాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి, వైద్య విద్య సంచాలకులు డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జెవివి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - తిరువూరు

కృష్ణాజిల్లా తిరువూరులో జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన వైద్య శిబిరానికి ఆదివారం రోగుల నుంచి విశేష స్పందన లభించింది. నియోజకవర్గం నుంచేకాకుండా... తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ఖమ్మం జిల్లా నుంచి కూడా రోగులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. జెవివి ఆరోగ్య కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సానికొమ్ము సురేష్, డాక్టర్లు రవీంద్ర, లక్ష్మణరావు, నరేంద్రలు రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు, ఇన్సులిన్ ఇంజక్షన్లు అందజేశారు. జెవివి ప్రతినిధులు వెలగా శ్రీనివాస్, ఎం.హరికృష్ణ, పి.శీనయ్య, జె.ఆనందరావు, బి.ప్రతాపరెడ్డి, ఎం.వెంకట్రావు, జనార్థన్, కె.శ్రీను, ఎస్.జగన్మోహనరావు, కె.రామారావు, ఎస్‌డి.సుబాని, కేశవరావు, రవి, రాధ, శ్రీదేవి, నాగశిరోమణి, కుమారి తదితర 70 మంది వలంటీర్లు రోగులకు సేవలందించారు.

రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులపై కసరత్తు

- ఒక్కో గ్రామానికి రూ.25 లక్షల కేటాయింపు ?
- మరికొంత అదనపు వ్యయంతో సదుపాయాలు
- గ్రామాల వారీగా ప్రతిపాదనలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సిఆర్‌డిఎ కసరత్తు ప్రారంభించింది. ప్రధానంగా తాగునీరు, రోడ్లు, విద్యుత్ దీపాలు, డ్రెయినేజీ సదుపాయాల కల్పనపై అధికారులు దృష్టిసారించారు. భూ సమీకరణ సందర్భంగా ఇచ్చిన హామీల నేపథ్యంలో గ్రామానికి రూ.25 లక్షలు కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఒక్కో గ్రామంలో మరికొంత అదనపు వ్యయమైనా మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం సిఆర్‌డిఎకు సూచించింది. ఈ మేరకు అన్ని సంబంధిత శాఖల అధికారుల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించారు. పంచాయతిరాజ్, ఆర్అండ్‌బి, గ్రామీణ నీటిపారుదల శాఖ, విద్యుత్‌శాఖలకు సంబంధించి గ్రామాల వారీగా ప్రతిపాదనలు కోరారు. గరిష్ఠంగా గ్రామానికి రూ.30 లక్షల ప్రతిపాదనలు వచ్చినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రతిపాదనలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, స్థానిక గ్రామ కమిటీలతో చర్చించి తుది ప్రతిపాదనలను ఆయా గ్రామాల సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్లు కమిషనర్‌కు పంపనట్టు తెలిసింది. ఆయా గ్రామాల పరిధిలో రాజధాని నిర్మాణాలు చేపడుతున్నా.. గత ఏడాదిన్నరగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. కనీస మౌలిక సదుపాయాలు లేక ఇతర ప్రాంతాల నుంచి గ్రామాలకు ఎవ్వరు వచ్చినా 'రాజధాని అంటారు... గ్రామాల్లో ఎటువంటి మార్పు లేదేంటి' అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఇటీవల కొంత మంది టిడిపి నాయకులు మంత్రులు పుల్లారావు, నారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. కృష్ణానది చెంతనే ఉన్నా.. దాదాపు 10 గ్రామాల్లో నిత్యం తాగునీటి సమస్య దారుణంగా ఉంది. ఆరు గ్రామాల్లో అసలు తాగునీరు ఎప్పుడు వస్తుందో తెలియని స్థితి ఉంది. మాస్టర్ ప్లాన్‌పై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో కూడా ప్రజలు గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై నిలదీశారు. ఆయా అంశాలను స్థానిక టిడిపి నేతలు సర్కార్‌కు మొరపెట్టడంతో.... ఎట్టకేలకు గ్రామాలకు నిధులుకేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని సమాచారం. అందువల్ల తొలుత గ్రామాల వారిగా ప్రతిపాదనలు స్వీకరించాలని సిఆర్‌డిఎ అధికారులకు ప్రభుత్వం సూచించింది. ఈమేరకు సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలిస్తున్నారు.

చిత్రాల ద్వారానే భావ వ్యక్తీకరణ

- ఆర్ట్ క్యాంపు ప్రారంభోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

భాష పుట్టుక ముందు ఆదిమానవుడు చిత్రాల ద్వారానే భావాలను వ్యక్తపరచాడని, అందుకు శిలాయుగపు చిత్రకళే నిదర్శనమని రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయకుమార్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాల్లో భాగంగా.. విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాల ప్రాంగణంలో నగర చిత్రకారులతో ఏర్పాటు చేసిన ఆర్ట్ క్యాంపును ఆయన ప్రారంభించారు. 'ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ' సహకారంతో ఆంధ్రప్రదేశ్ భాషా, సాంస్కృతిక శాఖ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. తొలి చిత్రాలను స్ఫూర్తిగా తీసుకుని మాతృభాష అభివృద్ధికి తగిన సూచనలివ్వాలని విజయకుమార్ అన్నారు. కల్చరల్ సెంటర్ సిఇఒ నాగిరెడ్డి మట్లాడుతూ.. అమ్మ ద్వారా నేర్చుకున్న భాషకు అమ్మకు ఇచ్చినంత గౌరవం ఇవ్వాలన్నారు.

వినియోగదారునికి భారం లేకుండా చట్టసవరణలు

- విశ్రాంత సేల్స్ టాక్స్ ఆఫీసర్ సుబ్బారావు

ప్రజాశక్తి-గుంటూరు అర్బన్

వినియోగదారులకు భారం కాకుండా వ్యాపారలావాదేవీల పన్నుల చట్ట సవరణలు జరగాలని విశ్రాంత సేల్స్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ పి.వి.సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని కొత్తపేట ఫాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సేల్స్ ట్యాక్స్ చట్టం నెం.4, ఇతర వాణిజ్య పన్నుల చట్టాలపై రాష్ట్ర సదస్సు జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రభుత్వ వాణిజ్య చట్టాలు సామాన్యులకు అర్థం కాకుం డా సంక్లిష్టంగా ఉంటాయని అన్నారు. చట్టాలపై అవగాహన లేక పోవడంతో ప్రభు త్వానికి వ్యాపారస్తుడు అధిక మొత్తంలో పన్నులు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడిం చారు. వ్యాట్ వలన వినియోగదారుడు పరోక్ష భారాన్ని భరించవలసి వస్తుందని తెలి పారు. ప్రభుత్వం ఇచ్చే ట్యాక్స్ రిఫండ్స్ ఆలస్యమైతే వ్యాపారస్తునికి నెలకు 1.25 శాతం ప్రభుత్వమే వడ్డీ చెల్లించే విధంగా చట్టం ఉన్నట్లు వ్యాపారస్తులకు వివరిం చారు. వ్యాట్, అమ్మ కపు, కొనుగోలు పన్నుల చట్టాలపై వ్యాపారులు అవగాహన పెంపొందించుకునేందుకు మరిన్ని సదస్సులు నిర్వహించాలని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు

మత్స్యకారుల అభివృద్ధికి రూ.32కోట్ల నిధులు

- మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటన

ప్రజాశక్తి - మచిలీపట్నం

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.32 కోట్లు నిధులు విడుదల చేసిందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బందరుకోటలోని మత్స్యశాఖ శిక్షణ కార్యాలయం వద్ద 52 మంది మత్స్యకారులకు రూ.1.30 కోట్ల విలువైన వలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యశాఖ రంగంలో రెండంకెల వృద్ధిరేటును సాధించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు చెప్పారు. మత్స్యకారులకు 22 రకాల పథకాలు అమలుపర్చి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

చెక్‌డ్యామ్ శంకుస్థాపనలో నిరసన సెగ

- మంత్రి, స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు

ప్రజాశక్తి-రాజుపాలెం

రాజుపాలెం మండలం బలిజేపల్లి గ్రామంలో చెక్‌డ్యామ్ నిర్మాణ శంకుస్థాపనకు వెళ్లిన స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు, జలవనరుల మంత్రి దేవినేని ఉమాకు చుక్కెదురయింది. ఈ చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల 21ఎకరాల భూములతో పాటు గ్రామం మొత్తం నీటమునిగే ప్రమాదం ఉందని, అందువల్ల ఈ చెక్‌డ్యామ్ నిర్మాణ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని కోరుతూ రైతులు ఆందోళన చేపట్టారు. శంకు స్థాపన అడ్డుకునేందుకు విఫలయత్నం చేశారు. దీంతో ముందస్తు సమాచారం అందుకున్న స్పీకర్ కోడెల.. పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వడంతో భారీగా పోలీసు బలగాలు గ్రామానికి చేరుకున్నాయి. రైతుల నిరసనల మధ్య శంకుస్థాపనకు మంత్రి, స్పీకర్ ఉపక్రమించగా లాఠీలు ఝులిపించి రైతులు, మహిళలు పోలీసులు చెదరగొట్టారు. పోలీసులకు, రైతులకు మధ్య తీవ్ర పెనుగులాట జరిగింది. భారీ బందోబస్తు మధ్య శంకుస్థాపనను ముగించుకుని మంత్రి, స్పీకర్ వెళ్లిపోయారు. దీంతో ఆగ్రహించి, శంకుస్థాపనకు ఉపయోగించిన పూజాసామగ్రిని, రాళ్లను మహిళలు చెల్లాచెదురుగా విసిరేసి గుంటను మట్టితో పూడుస్తుండగా పోలీసులు అడ్డుతగిలి తోసేశారు.

GAYATRI

GAYATRI PROJECTS LIMITED

Regd.& Corp.Office: 6-3-1090, B-1, TSR Towers, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-082.Telangana
Tel: +91 40 23310330 / 4284 / 4296, Fax: +91 40 2339 8435
E mail: cs@gayatri.co.in Web: www.gayatri.co.in
CIN : L99999TG1989PLC057289

సభ్యులకు నోటిసు

కంపెనీ సభ్యులకు తెలియజేయునది ఏమనగా కంపెనీల (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) నియమాలు, 2014 యొక్క నియమం 22తో కలుపుతూ చదువుతూ కంపెనీ యాక్ట్, 2013ను రూల్ 22తో కలిపి చదువుతూ సెక్షన్ 110 అనుసరించి ఫిబ్రవరి 19, 2016న పోస్టల్ బ్యాలెట్ ఫాం ('ఫాం')తో పాటుగా మరియు సొంత చిరునామకి, పోస్టేజ్ ప్రీ-పెయిడ్ ఎన్‌వలప్‌తో సభ్యులు ఎవరైతే ఇమెయిల్ ఐడిలు నమోదు చేయబడలేదో వారందరికి నోటిసు డిస్పాచ్ చేయడం జరిగింది మరియు సభ్యులు ఎవరైతే ఇ-మెయిల్ ఐడి నమోదు చేసినారో వారికి ఫిబ్రవరి 12, 2016న పంపించడం జరిగింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ కలుపుకొని పోస్టల్ బ్యాలెట్‌ను కోరుతూ ఆమోదించబడింది.

ఇ-ఓటింగ్ సౌలభ్యాన్ని పొందుటకు సభ్యులు ఎవరైతే ఫారం మరియు ఇ-మెయిల్ ఐడి ఉన్న వారికి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ కల్పించబడింది. ఇంతకుముందు ఎవరైతే సభ్యులు ఇ-ఓటింగ్ సౌలభ్యాన్ని ఉపయోగించుకున్నారో ఇంతకుముందు ఉన్నటువంటి ఇ-మెయిల్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉపయోగించుకొనవచ్చు.

పోస్టల్ బ్యాలెట్‌ను ధర్మబద్ధంగా మరియు పారదర్శకంగా నిర్వహించుటకు కంపెనీ బోర్డు ఆఫ్ డైరక్టర్లు ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ అయినటువంటి శ్రీ. వై.కోటేశ్వర్‌రావు గారిని స్క్రూటినైజర్‌గా నియమించడం జరిగింది.

ఇ-ఓటింగ్ శుక్రవారం, ఫిబ్రవరి19న 9.00గం.లకు మొదలయి మరియు శనివారం, మార్చ్ 19, 2016న 5.00గం.లకు ముగుస్తుంది. ఈ సమయంలో ఇ ఓటింగ్ ప్లాట్‌ఫాం శనివారం, మార్చ్ 19, 2016న ఆపివేయబడుతుంది, సభ్యుల నుండి ఏ రూపంలో అందుకున్న తరువాత ఆ తేదిన కఠినంగా వ్యవహరించి అ సభ్యులకు ఎలాంటి ప్రతిస్పందన ఇవ్వడం జరగదు.

సభ్యులు ఎవరైతే ఫారంను స్వీకరించలేదో మరియు నకిలీ ఫారంను కావాలని కోరినవారికి లేదా పోస్టల్ బ్యాలెట్‌లో పాల్గొనడానికి సంబంధించి ఏమైన ఫిర్యాదుల ఉంటే కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ శ్రీ కార్వి కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్: గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్, కార్వి సెలినియం టొవర్ నం.బి, ప్లాట్ నం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500 032 వద్ద సంప్రదించగలరు. టెలిఫోన్ 040-67162222 లేదా 1800 345 4001 (టోల్ ఫ్రీ). ఇమెయిల్: einward.ris@karvy.com సంప్రదించవలసిన వ్యక్తి శ్రీ కె ఎస్ రెడ్డి.

కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద పోస్టల్ బ్యాలెట్ ఫలితాలను మంగళవారం, మార్చ్ 22, 2016న ప్రకటించడతాయి. కంపెనీ వాటాల జాబితా మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.gayatri.co.in సదరు ఫలితాలను స్క్రూటినైజర్ నివేదికతో పాటుగా స్టాక్ ఎక్చేంజ్‌లకు తెలియజేస్తు చూపించబడతాయి.

For GAYATRI PROJECTS LIMITED
Sd/- (CS I.V.LAKSHMI)
Company Secretary & Compliance Officer

Place: Hyderabad
Date : 20th February, 2016

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

పరిపాలనా కార్యాలయం: నెం.24-బి,గాంధీ నగర్, కుంభకోణం-612001, ఫోన్:2402322, 2401622 ఫ్యాక్స్: 0435-2431746

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి)

ఏదైతే, కింది సంతకందారు సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి. దాని పరిపాలనా కార్యాలయము నెం.24-బి,గాంధీ నగర్,కుంభకోణం-612001,మరియు 15-24-182, యంఐజి 182, 1 పేజ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి-500072 వద్ద బ్రాంచి ఆఫీసులలో ఒకటి సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల విభాగము 13(12) మరియు 12 క్రింద దిగువ తెలిపిన తేదీలలో క్రింది రుణగ్రహీతలను నెలలవారీగా వడ్డీతో సదరు నోటీసు యొక్క తేది నుండి 60 రోజులలోగా దిగువ తెలిపిన మొత్తాలను చెల్లించాలి అని రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసాము.

1). రుణగ్రహీతల పేరు: నెం.1.శ్రీమతి. హనీష, భర్త : డి.కిషోర్‌బాబు, ప్లాట్ నెం.301, శ్రీ.కృష్ణ ఎస్టేట్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. నెం.2. శ్రీ.డి.కిషోర్‌బాబు, తండ్రి: డి.ఆదిశేషులు, ప్లాట్ నెం.301, శ్రీ.కృష్ణ ఎస్టేట్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. నెలలవారీగా 01-01-2015 నుండి తదుపరి వడ్డీతో పాటు చెల్లించాల్సిన బాకీ మొత్తం: రూ.35,37,417.00 (రూపాయలు. ముప్పై ఐదు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల పదిహేడు మాత్రమే) (ఖాతాలోకి తదుపరి చెల్లింపులు చేజిక్కించుకున్న తరువాత)
డిమాండ్ నోటీసు తేది: 14-01-2015 మరియు పత్రికా ప్రచురణ తేది 28-07-2015.

మా బ్యాంకుకు తాకట్టుగా ఉన్న స్థిరాస్తి యొక్క షెడ్యూల్
షెడ్యూల్ (ఆస్తి యజమాని శ్రీమతి. డి.హనీష)

రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, హైదర్‌నగర్ గ్రామం, సర్దార్‌పటేల్ నగర్ వద్ద గల కృష్ణా రెసిడెన్సీ యొక్క సర్వేనెం. 145 భాగంలో ప్లాట్ నెం.లు 235 మరియు 236 పై 20.00 చ.గజాలు(730 చ.గజాల మొత్తంలో) భూ విస్తీర్ణం యొక్క విడిదీయరాని వాటాతో పాటు 1550 చ.అ॥(కామన్ ఏరియాతో సహ) నిర్మాణ ఏరియాతో ప్లాట్ నెం.101(మొదటి అంతస్తులో) మొత్తం. మరియు భూమి యొక్క సరిహద్దులు: తూర్పు: నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ భూమి, పడమర: 30'-0" విస్తృత రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.లు: 232,233 మరియు 234, దక్షిణం:40'-0" విస్తృత రోడ్డు, ప్లాట్ కు సరిహద్దులు: తూర్పు: స్టేర్‌కేజ్ మరియు కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

2). రుణగ్రహీతల పేరు: నెం.1. శ్రీ.కిషోర్ బాబు, తండ్రి: ఆదిశేషులు, ప్లాట్ నెం.301, శ్రీ.కృష్ణ ఎస్టేట్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. నెం.2. శ్రీమతి.డి.హనీష, భర్త: డి.కిషోర్‌బాబు, ప్లాట్ నెం.301, శ్రీ.కృష్ణ ఎస్టేట్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. నెలలవారీగా 01-09-2015 నుండి తదుపరి వడ్డీతో పాటు చెల్లించాల్సిన బాకీ మొత్తం: రూ.23,85,104/- (రూపాయలు ఇరువై మూడు లక్షల ఎనభై ఐదు వేల నూట నాలుగు మాత్రమే)

మా బ్యాంకుకు తాకట్టుగా ఉన్న స్థిరాస్తి యొక్క షెడ్యూల్
షెడ్యూల్(ఆస్తి యాజమాని శ్రీ.డి.కిషోర్ బాబు, తండ్రి: ఆదిశేషులు)

రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, హైదర్‌నగర్ గ్రామం, సర్దార్‌పటేల్ నగర్ వద్ద గల కృష్ణా రెసిడెన్సీ, సర్వేనెం. 145 భాగంలో ప్లాట్ నెం.లు 235 మరియు 236 పై 15.00 చ.గజాలు(730 చ.గజాల మొత్తంలో) భూ విస్తీర్ణం యొక్క విడిదీయరాని వాటాతో పాటు 1550 చ.అ॥(కామన్ ఏరియాతో సహ) నిర్మాణ ఏరియాతో సగం పూర్తయిన ప్లాట్ నెం.301(మూడవ అంతస్తులో) మొత్తం. మరియు భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.లు: 232,233 మరియు 234, దక్షిణం:40'-0" విస్తృత రోడ్డు, తూర్పు: నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ భూమి, పడమర: 30'-0" విస్తృత రోడ్డు,, ప్లాట్ కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు స్టేర్‌కేజ్ , పడమర: ఓపెన్ టు స్కై.

దిగువ పేరు కలిగిన రుణగ్రహీతలు పైన సూచించిన చట్టబద్ధమైన నోటీసు స్వీకరణ విరుద్ధంగా మొత్తంను చెల్లించుటలో విఫలమైనారు, 17 ఫిబ్రవరి 2016న సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింది అతనికి సంక్రమించిన అధికారాలతో ఇందులో వివరించిన ఆస్తులు కింది సంతకందారు స్వాధీనపరుచుకున్నారాని దిగువ పేరు గల రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ముఖ్యంగా దిగువ పేరుగల రుణగ్రహీతలు మరియు సామాన్య ప్రజలు కాని ఎవరైనా ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదని హెచ్చరించడమైనది మరియు ఒకవేళ ఎమైనా లావాదేవీలు జరపదలచిన సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారికి నోటీసులో తెలిపిన మొత్తాలను మరియు తిరిగి చెల్లించే వరకు వడ్డీతో సహ బాకీ మొత్తాలను చెల్లించాలి.

ప్రదేశం : కూకట్‌పల్లి
తేది : 17-02-2016.
అధీకృత అధికారి